# విషయసూచిక

## 13 వ మజిలీ


1. ఇంద్రద్యుమ్నుని కథ 11
2. విశాలాక్షి కథ 16
3. మళయాళదేశము కథ 31
4. మదనుని కథ 38


## 14 వ మజిలీ


5. విశాలాక్షీ ప్రవాహము కథ 56
6. భీమశర్మ యను బ్రహ్మచారి కథ 60
7. కోయపల్లె కథ 68
8. అద్భుతఫలము కథ 68
9. అద్భుతపుష్పము కథ 74
10. ఇంద్రద్యుమ్నుని సముద్రప్రయాణము 83


## 15 వ మజిలీ


11. సంగీతవృక్షము కథ 93
12. రుచికుని కథ 94
13. తిలోత్తమ కథ 102
14. బలసింహుని కథ 107
15. వీరగుప్తుని కథ 118


## 16 వ మజిలీ


16. భక్తురాలి కథ 120
17. బలదేవుని కథ 125
18. జయంతుని కథ 131
19. ఇంద్రుని కథ 140


## 17 వ మజిలీ


20. ధర్మపాలుని కథ 161
21. అదృష్టదీపుని కథ 169
22. కాంతిమతి కథ 179
23. ప్రియంవద కథ 201


## 18 వ మజిలీ


24. భువనేశ్వరీదేవి కథ 205
25. హరిదత్తుని కథ 221
26. సత్యవతి కథ 239
27. ప్రియంవదా హరిదత్తుల వివాహము 247
28. సునంద కథ 249

నది. మొదట నమ్మదవతి యుపచారములు సేయుచానివలె నటించి క్రమంబున దన చతురవిలోకన సంభాషణాది విలాసములచేత నామనం బనంగాయత్తంబు గావించినది.

అప్పుడు సురుచి సంగమసుమాట జ్ఞాపకమువచ్చిన బుద్ధితెచ్చుకొని వస్తు నిరూపణచేయుచుండ నీశ్లోకము స్మరణకు వచ్చినది.

శ్లో॥ కాంతేత్యుత్పలలోచనేతి విపులశ్రోణీభరేత్యున్నమ
త్పీనోత్తుంగపయోధరేతి సుముఖాంభోజేతి సుభ్రూరితి
దృష్ట్వామాద్యతిమోదతేభిరమతే ప్రస్తౌతి విద్వానపి
ప్రత్యక్షాశుచిభస్త్రికాంస్త్రియమహోమోహస్యదుశ్చేష్టితం

క్రొత్తవారనని యించుకయు గొంకులేక పెక్కువోకలం బోవునమ్మ త్తకాశిని తత్తరమువారించుచు నించుబోడి మేమింద్రియంబుల జయించినవారము నీవిలాసములు మాకుల్లాసము గావింపనేరవు. నీవిందుండిన లాభమేమియులేదు. పోపొమ్ము. మీమగవారు జూచిన మోసమువచ్చును ఉత్తమస్త్రీలకిది ధర్మముకాదని మందలించిన జలించిన డెందముతో నమ్మందయాన మందయానమున దానువచ్చిన త్రోవంబోయి నది పిమ్మట నేను శయ్యయందు బరుండి యుదయంబునలేచి చూచువరకు బాదములకు సంకెళులు దగిలించి యొక బందీగృహంబున బద్ధుడనై యుంటిని. నాయవస్థయంతయు నీవుసైతమనుభవించినదే. మఱియు జెప్పనేల. నేడుప్రొద్దున నేమిటికో యీ పాతాళగృహంబునకుదెచ్చిరి. ఇందు మీదర్శనలాభముకలిగినది. ఆపదలయందును శుభములు గలుగుననిచెప్పిన పెద్దలమాటలుయదార్థములని నమ్మవచ్చును. మిమ్ముజూచుటచే నాపడిన యిడుములన్నియు మఱచితిని. ధన్యుడనైతిని. ఇదియే నావృత్తాంతమని పలుకుచు నతడూరకుండెను.

అతని వృత్తాంతమంతయును విని యా యింద్రద్యుమ్నుడు మిగుల వెఱగుపడుచు నతనిం గౌగలించుకొని యోహో! మిత్రమా! విశాలాక్షి యిప్పుడు నిన్నుజూచిన నెంతసంతోషించునో గదా! ఆపూబోడికి నీవు తగినవాడవగుదువు. దానంజేసియేనీపెండ్లియైనపిమ్మట చింతించుచున్న యాచిన్నదాని స్వప్నములో నీవు చింతింపకుము. నీకు మేలయ్యెడినని యమ్మవారు చెప్పినది. అద్దేవిపలుకుపోలి బోవునా ? ఈయిడుములు సైతముదాటి యాబోటితో గలిసికొనగలవని నాకు దోచుచున్నది. ఇప్పటికి దీనిని దాటుపాటనమెద్దియుంతోచకున్నది. కానిమ్ము. ఈయిక్కట్టు తెచ్చిపెట్టిన దైవమే దీనిని మరలించును. న్యాపతిన నెకవేర మీయిరువు రెన్నడు గలిసికొందురో యని పలుకుచు నతనిశోకమును శాంతిపజచుచున్న సమయంబున వారిమాటలన్నియు వినుచున్న యొకపురుషుడు వినమ్రుడై యారాజున కిట్లనియె.

దేవా! నేను దేవరదాసుడను విచిత్రసునాధ, మీ సంవాదమునంతయు విని యుంటిని. మిమ్ము నాయేలికయైన యింద్రద్యుమ్నునిగా దెలిసికొంటిని. మీవంటి వారిట్టి కట్టునంబడి యుండుట లోకంబిట్టటగుటకని తోచుచున్నది. అగ్నినొడిగట్టిన

వచ్చుచున్నదని తొంగిచూచుచు నీరీతి నొకయామము గడిపితిని. ఇంతలో నాయింటి నూచ్చెలు నిగుడవచ్చి తలుపు తీసినది. నేను నెదురేగి సభావిశేషము లేమని యడిగిన నిట్లనియె.

అక్కా! వినుము నావార్త కుమారునివలన దేవేంద్రుడు విని నాకు వర్తమానము బంపెను. నేను వెళ్ళినతరువాత నాదరపూర్వకముగనే నాకథయంతయును విని తానుగూడ విచారించెను. తరువాత నీరాత్రి నాటకములోనికి బొమ్మనికూడ నానతిచ్చెను. ఇంతవరకు బాగుగనే యున్నది కాని మఱియొక చిక్కు తటస్థించునని యోజించుచున్నదాన నాతో నతడు మాట్లాడుచున్న సమయమున విజయుడను సుధర్మాభవన ద్వారపాలుడు వచ్చి దేవేంద్రా! నమస్కారము నేను సభాద్వారపాలుడను. ఈరాత్రి నాటకమాడుదురని యీసభయంతయు బరిశోధించి యలంకరింపుచుండ చింతామణిపీఠము వెనుక నీకాగితము దొరకినది. ఇందున్నది మనలిపికాదు. మనుష్యలిపివలె దోచుచున్నది. అట్టిది యీ సభలోనికి వచ్చుటకు గారణమేమో దేవరవారే యాలోచింపవలయునని పలుకుచు నా యుత్తరము చేతికిచ్చెను. దానిం బుచ్చుకొని సకలభాషావేదియయిన దేవేంద్రుడు చదువగా బావులదండలకయి నీకెవ్వరో వ్రాసినట్లున్నది. అప్పుడు దేవేంద్రుడు సందేహమందుచు నోహో! ఈచుచికుడెవ్వడు ఎచ్చటి జగన్నాథము ఈయుత్తరమీసభలో నుండుట మిగుల చిత్రముగా నున్నదేయని పెక్కుగతుల దలపోయుచు రెండవద్వారపాలకుడయిన నందునికి బృహస్పతికిని తక్షణమే సందేశము బంపెను. అంతవరకు విని నేను భయపడుచు నింద్రుని యనుమతి వడసి యిచ్చటికి వచ్చితిని.

ఆ యుత్తరము నీవచ్చట మరచితివి కాబోలు. ఇంక మనగుట్టు బట్టబయలు కాకమానదు. నందుని నిర్బంధించి యడిగినచో నాసంగతి చెప్పునేమో దానింబట్టి క్రమముగా నిజము లాగికొందురు. ఇదియునుగాక దివ్యజ్ఞానసంపన్నుడగు బృహస్పతి తలచుకొనిన నిజము దాగునా అందులకే బృహస్పతికిగూడ వర్తమానముచేసెను. ఇక నీవిచ్చటనుండిన మాటదక్కదు లెమ్ము నిన్ను భూలోకమునకు దీసికొనిపోయి దింపి వచ్చెదను. నీవు సుఖముగా నుండినజాలు. నా కర్మము నాయది మఱియు నీకొక్క మేలు గూర్చెదను. భూమిలో నొక రాజకుమారిక నాపేరనే యొప్పుచు రూపలావణ్యాదుల నన్నుబోలి సామాన్యుని బెండ్లియాడనని పట్టుపట్టియున్నది. మొన్నటి ప్రయాణములో నేను దాని వృత్తాంతము వింటిని. దానికి నీవుదగినవాడవు దానిమేడమీద నిన్ను దించివచ్చెదను. దానితో సుఖముగా నుండుము లెమ్ము. మరల నేను వేగిరముగావచ్చి నాటకమున కందుకొనవలయునని పలుకగా విని అయ్యో! యెంత ప్రమాదము వచ్చి

దదృష్టదీపుడనియు అతని తమ్ముడు హరిదత్తుడనియు తెలిసికొని మిక్కిలి సంతసించుచు అతని పాదంబులంబడి తెలియకచేసిన యపరాధము సైరింపుమని వేడుకొనెను. ఆ వార్త అంతలోనే పట్టణమంతయు వ్యాపించినది. అదృష్టదీపుడు వచ్చెనని విని నంత యాచకులు బ్రాహ్మణులును వేనవేలు ప్రోగుపడిరి. అదృష్టదీపుడప్పుడు గొప్ప శిబిరములను దెప్పించి కేళిశైలమున వేయించి అది నెలవుచేసికొని దేవీభవనమునంగల వస్తువులును, మణులును లోహములు నడుపరతు ధనకొరకు దీర్ఘములవెంబడి తిరుగుచున్న బ్రాహ్మణులకును, దరిద్రులకును దానము చేయదొడంగెను. దేవీసౌధమునంగల ద్రవ్యమంతయు అక్షయమైనది గనుక నతండెంత ద్రవ్యము గరుచుపెట్టినను కొదవలేకున్నది. అదృష్టదీపుడు పుష్పపురిలో నమ్మునికి వివాహము చేయుననువార్త జగంబంతయు వ్యాపించినందున భూమియందుగల విద్వాంసులందరును అచ్చటికి రాదొడంగిరి.

# ప్రియంవదా హరిదత్తుల వివాహము

పట్టిసవారినరంతు కుబేరులంజేసి యనుపుచుండెను. దానితో నిది యుక్తరత్న మిచ్చెనేని గోటీశ్వరు లగుచుందురు. తరువాత అదృష్టదీపుడు ధర్మపురినుండి రత్నపతిని బ్రహ్మవర్ధసిని బిలిపించి వారివలన మరల నెరుగనట్లు తమ పూర్వవృత్తాంతము దెలిసికొని మిక్కిలి విచారించుచు దల్లిదండ్రుల చెఱ విడిపించుటకై ప్రయత్నించి కాంతిమతిని జతురికతోగూడ అచ్చటికి రప్పించి యుచిత సంభాషణలచే నోదార్చెను.

మరియు ధర్మపాలుని భార్యయగు సునందజాద జెప్పినవానికినిగాని, యామెను దీసికొని వచ్చినవానికిగాని నూరుకోట్ల దీనారములు గానుకగా నిత్తుమని ప్రకటించుటయేగాక ప్రతిగ్రామమునందును జాటించునట్లాజ్ఞాపించెను. అదృష్టదీపుడు ప్రతిదినము నెచ్చటనున్నను నూరుకోట్ల బంగారము బ్రాహ్మణులకు దానము చేయుచుండుటచే అతని ఖ్యాతి పూర్వముకన్న భూమియంతయు నెక్కువగా వ్యాపించినది.

భూమియందుగల రాజులకందరకును రావలయునని యుత్తరములు వ్రాసెను కాని చోళదేశపు ప్రభువగు వసురక్షితునికి మాత్రము వర్తమానము చేయలేదు. అంతకు

